ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

ట్రాన్స్‌ఫార్మర్లు పాడైతయ్..

బజార్‌హత్నూర్, నవంబర్ 21: కాంగ్రెసోళ్లు చెప్పినట్లు మూడు గంటల కరెంట్ ఇస్తే రైతులకు మళ్లీ కష్టాలు మొదలైనట్లే. ఇగ రైతులందరూ 10హెచ్‌పీ మోటర్లు పెడితే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు పాడైతయ్. ఇగ మళ్లా వాటి రిపేర్ల ఖర్చు కూడా రైతులు మీదనే వేస్తరు. అసలు ఎవు నం ఎట్ల చేస్తరనేది కాంగ్రెస్ లీడర్లకు తెలిసినట్లు లేదు. గిప్పుడు రూ.లక్ష సొమ్ముపెట్టి కొత్త మోటర్లు పెట్టడం రైతులకు అసాధ్యం. 24 గంటల కరెంటు ఇస్తనే రైతులు ఒకేసారి కాకుండా వేలైన సమయంలో పంటలకు నీళ్లు పెడుతరు. ఇగ ట్రాన్స్‌ఫార్మర్ల మీద భారం పడదు. సీఎం కేసీఆర్ ఏం చేసినా ఆలోచించే చేస్తరు. రైతులకు మంచి చెయ్యడానికే ఏదైనా చేస్తరు. గీ కాంగ్రెసోళ్లను నమ్మితే నట్టేట మునుగుడే అయితది. -మూది వినాయక్, బజార్‌హత్నూర్

రైతులను మోసం చేస్తరు..

కాంగ్రెసోళ్లు రైతులను మోసం చేసే ప్రయ త్నం చేస్తున్నరు. ఏవేవో హామీలు చెప్పి ఓట్లడుగుతున్నరు. వాళ్లు గతంలో చేసిందేమిటో అందరికీ తెలుసు. ఇయ్యాల ఏదో చేస్తమని అంటే ఎవ్వలూ ఆ పార్టీని పట్టించుకుంటలేరు. ఇగ మూడు గంటల కరెంటు చాలని ఆ పార్టీ లీడర్ రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నడు. నాకు ఆరెకరా ల భూమి ఉన్నది. అందులో మూడెకరాల్లో పత్తి, 3 ఎకరాలు సోయా వేసిన. గిప్పుడు సోయా చేతికి వచ్చింది. ఇగ శనగ వేస్తున్న. పొలాలకు 10 హెచ్‌పీల మోటర్లు పెట్టి నీళ్లు ఇయ్యాల్నని ఆ పెద్దమనిషి అంటున్న డు. గివ్వి కొంటే లోడ్ పెరిగి మోటర్లతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపో తాయి. 24 గంటల కరెంట్ ఉండనేవట్లే. గిప్పుడు 5 హెచ్‌పీ మోటర్లు మస్తు సరిపోతాయ్. రైతులను ఆగం చేసే ప్రయత్నం కాంగ్రెసోళ్లు చేస్తున్నరు. - తలకొక్కుల రామన్న, రైతు, కాప్రి, జైనథ్ మండలం

రెండు పంటలు సాగు చేస్తున్నం..

ఆదిలాబాద్, నవంబర్ 21(నమస్తే తెలంగాణ): నాకు గ్రామంలో ఐదెకరాల భూమి ఉంది. గతంలో పంటలు వేద్దామంటే కరంటు సక్కగా ఉండేది కాదు. వానలు పడితే పంట దిగుబడులు మంచిగ వచ్చేటియి. లేదంటే పెట్టుబడులు కూడా రాకపోయేది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నరు. ఇగ గప్పటి నుంచే రెండు పంటలు సాగు చేస్తున్నం. వానకాలంలో పత్తి, సోయాబీన్, కంది, యాసంగిలో శనగ, పల్లి పంటలు వేస్తున్నం. కరంట్ ఉండడంతో నీళ్లు పుష్కలంగా ఇస్తున్నం. దీంతో నీళ్లు దిగుబడులు కూడా మస్తుగ అస్తున్నయ్. ఇదంతా సీఎం కేసీఆర్ అచ్చినంకనే మాకు మంచి జరుగుతున్నది. -నాగోరావు, రైతు, అంకోలి

మొదటి మడే కూడా తడిసింది లేదు..

సోనాల,నవంబర్21: కాంగ్రెస్ పాలనలో నీళ్లు లేక మొదటి మడి కూడా పారేది కాదు. కరెంటు ఎప్పుడొస్తదో.. ఎప్పుడు పోతదో తెల్వక పోయేది. నీళ్లు పెట్టేందుకు బాయి కాడికి రాత్రి పూట లైటు పట్టుకుని పోయేది. లైటు ఎప్పుడు వెలుగుతదోనని నిద్రపోకుండా కావలి కాసేది. ఎప్పుడో అర్ధరాత్రి కరెంటు వస్తే, స్విచ్ వేస్తే మొదటి మడి కూడా పారకపోయేది. తెలంగాణ అల్రెడీ అనంకనే కేసీఆర్ దయతోనే 24 గంటల ఉచిత కరంటు వస్తున్నది. వ్యవసాయం మంచిగైంది. అందరూ ఎవుసం పనులకే వస్తున్నరు. ఎప్పుడు మోటరు పెట్టుకోవాలని అనిపిస్తే అప్పుడు బాయి కాడికి పోయి పెట్టుకుంటున్నం. ఇగ గిప్పుడు కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు ఇచ్చేది లెల్వదు, నచ్చేది లెల్వదు. మళ్లా కష్టాలు కొని తెచ్చుకునుడే అయితది. గందుకే ఓటేసేముందు అందరూ ఆలోచించాలె. -చిట్లపల్లి శ్రీకాంత్, యువ రైతు, సోనాల.

ధరణితో మస్తు సౌలతయ్యింది..

ఆదిలాబాద్, నవంబర్ 21(నమస్తే తెలంగాణ): గతంలో భూముల వివరాలు సరిగ్గా లేకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యేవి. అవసరాల కోసం భూములు అమ్మాలన్నా, కొనాలన్నా తహసీల్, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు చుట్టూ తిరిగాల్సిన పరిస్థితి ఉండేది. పైసలు ఇస్తేగాని పనికాని పరిస్థితి ఉండేది. రాష్ట్ర ప్రభుత్వం భూముల రికార్డులను సరిచేసి ధరణి పోర్టల్‌లో నమోదు చేసింది. ఇప్పుడు రైతులు భూములు అమ్మాలన్నా, కొనాలన్నా ఎలాంటి ఇబ్బందులు లేవు. మీ సేవలో స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత తహసీల్ కార్యాలయాల్లో 20 నిమిషాల్లో పని అయిపోతున్నది. ఈజీగా పని అయిపోతున్నది. -ఇస్రెల్, రైతు, జైనథ్

కాళ్లరిగేలా తిరిగేది..

బజార్‌హత్నూర్, నవంబర్ 21: బీఆర్ ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ చాలా బాగుంది. పోర్టల్ ద్వారా ఆరగంటలో భూమి రిజిస్ట్రేషన్ అయిపోతున్నది. 15రోజుల్లో పాసుబుక్ ఇంటికి వస్తున్నది. రూపాయి హూడా లంచం ఎవ్వరికీ ఇయ్యాల్సిన పనిలేదు. మన వేలిముద్ర వేస్తేనే పోర్టల్ ఓపెన్ అవుతుంది. మన భూమి ఎక్కడికీ పోదు. ల్యాండు కన్వర్షన్ కూడా పది నిమిషాల్లో అయిపోతున్నది. గతంలోనైతే పనులు కావాల్నంటే ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది. కింది నుంచి పైదాకా ప్రతి అధికారికీ లంచం ఇస్తనే పనయ్యేది. గిప్పుడు మళ్లా ఆ రోజుల్నే కాంగ్రెస్ తీసుకొస్తానంటున్నది. గట్ల చేస్తే మాలాంటి రైతులు మళ్లా ఇబ్బందులు పడుతరు. -జయవంత్ రావు, కొల్హారి

ధరణితోనే భద్రత

జైనథ్, నవంబర్ 20 : ధరణి పోర్టల్‌తో రైతుల భూములకు భద్రత వచ్చింది. గతంలో భూములు ప్రభుత్వ రెవెన్యూ అధికారుల చేతిలో ఉండేవి. వారు పహాణీలో ఏమి రాస్తే అదే నిజమయ్యేది. నేడు తెలంగాణ వచ్చాక ధరణితో అర్ధగంటలోనే రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. గతంలో భూముల రిజిస్ట్రేషన్ కోసం జిల్లా కేంద్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ప్రస్తుతం అలా లేదు. బొటన్ వేలు పెడితేనే భూముల వివరాలు తెలుస్తున్నాయి. కాంగ్రెసోళ్లు వస్తే ధరణిని సముద్రంలో పారేస్తామంటున్నరు. ధరణి వల్ల రైతులకు మేలు జరిగింది. ధరణి ఉండాల్సిందే. - నీతారాం ఖోడే, రైతు, పంపాబాద్, బేల మండలం.

ధరణిలో భూముల వివరాలు ఎప్పుడైనా చూసుకోవచ్చు

ధరణిలో రైతులకు సంబంధించిన భూముల వివరాలు ఎప్పుడైనా చూసుకునే అవకాశం ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో భూముల రికార్డులు సరిగా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. పట్టా భూములు ఎవరి పేరు మీద మారుతాయో తెలియని పరిస్థితి ఉండేది. భూముల రికార్డులు చూసుకునేందుకు పహాణీల కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగాల్సి వచ్చేది. రేపు, మాపంటూ వాళ్లు మస్తుగ సతాయించేటోళ్లు. ధరణి రావడంతో ఆ పరిస్థితి మారింది. ఫోన్‌లో రైతుల భూములకు సంబంధించిన వివరాలు చూసుకునే అవకాశం ఏర్పడింది. - లక్ష్మణ్, రైతు, లోకారి, ఆదిలాబాద్ రూరల్

గిప్పుడే నిశ్చింతగా ఉంది..

సోనాల,నవంబర్ 21: ధరణి వచ్చినప్పటి నుంచే భూముల రక్షణ విషయంలో నిశ్చింతగా ఉన్నం. గిదివరకు పహాణీల్లో వీఆర్వోలు ఇష్టమొచ్చినట్లు పేర్లు మార్చేది. ఆఫీసుల చుట్టూ తిరిగినా పనులు కాకపోయేటియి. ధరణి రాకముందు భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మళ్లీ వీఆర్వో వరకు చుట్టూ జమాబందీ కోసం నెలల కొద్దీ తిరిగేది. గిప్పుడు గా బాధల్లేవ్. రిజిస్ట్రేషన్ కాగానే భూమిని పాసిఫ్పుస్తకాల్లో ఎక్కిస్తున్నరు. డిజిటలైజేషన్ కావడంతో వేలి ముద్ర వేస్తే తప్ప రికార్డులు మారవు. రైతుల మేలు కోసం గింత మంచి ధరణి పోర్టలదుసు సీఎం కేసీఆర్ తీసుకొస్తే దానిని తీసేస్తమని కాంగ్రెసోళ్లు అనడం సరికాదు. గట్లయితే మళ్లా రైతులు ఇబ్బంది పడుతరు. రైతులు నిశ్చింతగా ఉండుడు గా లీడర్లకు ఇష్టం లేనట్లున్నది. మళ్లా దళార్ల రాజ్యం తెస్తమని చూస్తున్నట్లున్నరు. - తుల గంగమ్మ, మహిళా రైతు, సోనాల

10 హెచ్‌పీ.. 'తడి'కి మోపెడు..

పెద్ద మోటరుతో రైతులను ఆర్థికంగా దెబ్బ తీసేందుకు కాంగ్రెస్ కుట్ర

- అన్నదాతలపై పంపు సెట్లు, పైపులు, వైర్లు, స్టార్టర్లు, మెకానిక్‌లు, కూలీల భారం
- ట్రాన్స్‌ఫార్మర్లపై అదనపు భారం పడి కాలిపోయే అవకాశం
- మూడు గంటల కరెంటుతో బతుకులు ఆగమవుతాయని ఆగ్రహం

ఆదిలాబాద్, నవంబర్ 21(నమస్తే తెలంగాణ) : తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు సరఫరా చేస్తుండడంతో రైతులు రెండు పంటలు వేస్తున్నారు. అవసరాన్ని బట్టి 3, 5 హెచ్‌పీ మోటర్లను వినియోగిస్తున్నారు. యాసంగి, వానకాలంలో పంటలు వేస్తూ ఆనందంగా జీవిస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో పరిస్థితి ఇలా ఉండే.. కాంగ్రెస్ నేతలు మాత్రం వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందంటున్నారు. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే మూడు గంటల్లో మూడెకరాలు పారుతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. మరోవైపు 10హెచ్‌పీ మోటర్లు పెట్టాల్సి వస్తే భూములున్నోళ్లు భిక్షగా మారడం భూయమని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం రైతులు తమ బోరు బావులకు వినియోగిస్తున్న 5 హెచ్‌పీ మోటర్లకు బదులుగా 10 హెచ్‌పీ మోటర్లను వాడితే రైతులపై రెట్టింపు భారం పడనున్నది. రైతులు 5 హెచ్‌పీ మోటర్లను కొనుగోలు చేయాలంటేనే భారం ఇబ్బందులు పడతారు. అలాంటిది ఏకంగా 10 హెచ్‌పీ మోటర్లను కొనుగోలు చేయాలంటే రూ.80 వేల నుంచి రూ. ఒక లక్ష వరకు అదనపు భారం పడనుంది. ఈ క్రమంలో లోడ్‌ను నియంత్రించేందుకు ఎక్కడికక్కడ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని కూడా పెంచాల్సి ఉంటుంది. ఇప్పుడున్న వాటితో సామర్థ్యంతో 10 హెచ్‌పీ మోటర్లను నడిపిస్తే అవి కాలిపోయే పరిస్థితి నెలకొంటుంది. దీంతో రైతులు మళ్లీ పాత రోజులు మాదిరిగా కాలిపోయిన మోటర్లను బాగు చేయించేందుకు మోటర్ వైండింగ్ దుకాణాలకు పరుగులు పెట్టాల్సి వస్తుంది. కాంగ్రెస్‌కు ఓటేస్తే పంటలకు నీరందక, మోటర్లను బాగు చేయించలేక బతుకులు ఆగమయ్యే పరిస్థితులు పునరావృతం అయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

10 హెచ్‌పీ మోటర్లతో అడుగంటనున్న భూగర్భ జలాలు

నిర్మల్ జిల్లా పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం. ఇక్కడి రైతులు బోరు బావుల కింద రెండు సీజన్లతో వరి పంట వేస్తుంటారు. నీటి నిల్వలను బట్టి 3, 5 హెచ్‌పీ మోటర్లను వినియోగిస్తారు. రేవంత్‌రెడ్డి చెప్పినట్లు 10 హెచ్‌పీ మోటర్లు వినియోగిస్తే బోర్లలోని నీటి నిల్వలు తగ్గిపోయి, భూగర్భ జలాలు అడుగంటి పోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బోర్లకు 5 హెచ్‌పీ మోటర్లే సరిపోతాయని అధికారులు చెబుతున్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉండేది. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్‌కు అవకాశమిస్తే కరెంటు కష్టాలతోపాటు రైతు ఆత్మహత్యలు తప్పవని జిల్లా రైతాంగం పేర్కొంటున్నది. వ్యవసాయంపై ఎలాంటి అవగాహన లేకుండా 3గంటల కరెంటు చాలు, 10 హెచ్‌పీ మోటార్లు పెట్టుకోవాలని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జిల్లా రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. ఇప్పుడు రెండు పంటలకు సరఫరా అవుతున్న నీరు.. రేపు 10 హెచ్‌పీ మోటర్లు పెడితే ఒక్క పంటకు కూడా సరిపోదని పేర్కొంటున్నారు. బోర్లలోని నీటిని రెండు రోజుల్లో తోడేస్తే ఆరు నెలల దాకా పంటలను ఎలా కాపాడుకునేదని ప్రశ్నిస్తున్నారు. రేవంత్‌రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడి రైతుల జీవితాలతో ఆడుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిరంతరాయంగా ఉచిత కరెంట్ ఇచ్చి బీడు భూములను సాగులోకి తెచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికే తమ మద్దతు ఉంటుందని రైతులు స్పష్టం చేస్తున్నారు.

3 గంటలకే నీళ్లందుతయా..

మా కుటుంబానికి అంతోటి శివారులో ఐదెకరాల భూమి ఉన్నది. మేము గతంలో కరెంటు కష్టాలతోటి, బిల్లులతోటి ఒకటే పంట తీస్తుంటిమి. గిప్పుడు సీఎం కేసీఆర్ సారు రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నరు, ఇగ రెండు పంటలు తీస్తున్నరు. కాంగ్రెస్ లీడరు రేవంత్‌రెడ్డి అన్నట్లు రైతులకు 3 గంటల కరెంటు ఎట్ల చాలుతది. మూడు గంటల్లు ఐదెకరాలకు నీళ్లెట్ల పారుతయి. గిప్పుడు 24 గంటల పాటు ఉచిత కరంటు ఇస్తున్నా, కూడా రైతులు పంటలకు కావాల్సినంత వాడుకుంటరు.. ఇక 10 హెచ్‌పీ మోటార్లు అనేటివి నేను చినుడే కానీ ఇప్పట్లైతే చూసింది లేదు. మా మండలంల అసుంటి మోటర్లు లేవు. అవ్వేటి అవసరం లేదు కూడా. అందుకు కాంగ్రెస్ చెప్తున్న మాటలల్లు అసలు పసనే లేదని అర్థం అవుతున్నది. రైతులు ఎప్పటికీ దళారి దగ్గరికి పోకుండా సంతోషంగా పంటలు తీస్తూ అన్నదాతగా ఉండాలంటే బీఆర్ఎస్ సర్కారే రావాలె. లేకుంటే బతుకు ఆగమైతది. - గుంజాల రామన్న, రైతు, లంకోలి, ఆదిలాబాద్ రూరల్

మాకు 24 గంటల కరెంట్ కావాలె..

గత ప్రభుత్వాల కాలంలో నీళ్లు లేక, కరెంట్ లేక భూమి బీడుగా మారింది. బతకడమే చానా కష్టమైంది. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మిషన్ కాకతీయ చెరువుల పూడికతీత పనులు చేపట్టి కట్టలను నిర్మించిన్రు. దీంతో భూ గర్భజలాలు మస్తు పెరిగినయ్. బాబి తవ్వుకున్న. మోటర్ పెట్టుకొని పొలంలో పత్తి పండిస్తున్న. మంచిగ బతుకుతున్న. అంత మంచిగ ఉన్నదనుకుంటే ఈ కాంగ్రెస్ మళ్లీ మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్నది. ఆ కరెంట్‌తోనా మొదటి మడి కూడా పారదు. ఇంకా 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలంటున్నది. ఎట్ల పెట్టుకుంటరు.. ఎవరు కొనిస్తరు.. వాళ్లు కొనిస్తరా.. చెప్పాలి. కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ పాత కథే అయితది. మాకు మూడు గంటల కరెంట్ వద్దు.. 24 గంటలే కావాలి. - తోట హరీశ్, యువరైతు, సాయిలింగి, తలమడుగు మండలం

10 హెచ్‌పీ మోటర్లు కాంగ్రెస్ కొనిస్తదా..?

జైనథ్, నవంబర్ 21: పదేండ్ల కిందట పంటల సాగంటే మస్తు ఇబ్బందయ్యేది. నాకు మూడెకరాల భూమి ఉన్నది. నాడు కరెంట్ లేక ఇబ్బందుల పడేది. వర్షాలు పడితే పంటలు వేసేది. సీఎం కేసీఆర్ అచ్చినంకనే పంటలు మంచిగ పండుతున్నయ్. రైతుబంధు, 24 గంటల కరెంటుతోని రైతులకు మేలైతంది. పడేళ్లుగా రైతులకు లాభాసాటి వ్యవసాయం చేసుకుంటున్నం. ఇగ గిప్పుడు కాంగ్రెసోళ్లు అధికారంలోకి రావడానికి ఏదేదో చెబుతున్నరు. కాంగ్రెస్ పెద్ద లీడరయితే ఇగ మూడు గంటల కరెంటు చాలంటున్నడు. 10 హెచ్‌పీ మోటర్ పెడితే సాలంటున్నడు. ఇగ మరి ఆ మోటర్ ఆయన కొనిస్తడా.. ఆయన పార్టీ కొనిస్తదో కూడా చెప్పాలి. ఎందుకంటే అంత పెద్ద మోటర్ కొనుడు రైతులతోని కాదు. ఇగ 10 హెచ్‌పీ మోటర్లు పెడితే మనకాడ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు కూడా వాళ్లే రిపేర్లు చేయిస్తరో కూడా చెప్పాలె. కాంగ్రెసోళ్లు మాట్లాడేది చూసి మా ఊళ్లో అంతా నవ్వుకుంటున్నరు. ఇగ 24 గంటల కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ సర్కారును కాదనుకోరు. - సిడాం గణేశ్, కురా గ్రామం, జైనథ్ మండలం

ఇంకా కండ్లముందే ఉన్నయ్..

కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఏ నాడూ కంటి నిండా నిద్ర కూడా పోలేదు. కరెంట్ కోసం రాత్రంతా జాగారాలు చేసేటోళ్లం. రాత్రిళ్లు పొలాల దగ్గరకు పోతే పాములు, తేళ్లు కరిచేవి. అడవి పందులు ఎంబడి పడేటియి. గతంలో కరెంట్ షాకులతో ఎందరో రైతులు చనిపోయిన్రు. గా బాధలు మళ్లీ రావద్దు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఆ బాధలు తీరినయి. 24 గంటల ఫ్రీ కరెంట్ ఇస్తున్నరు. ఎప్పుడంటే అప్పుడు పోయి పొలానికి నీళ్లు పెట్టుకుంటున్నం. రాత్రిపూట బాయిల కాడ పండే బాధలు పోయినయి. గిప్పుడు సాగుకు 24 గంటలు ఎందుకు.. మూడు గంటలు చాలదా అని కాంగ్రెస్ నాయకులు అంటున్నరట. ఎట్ల సరిపోతది. వాళ్లు ఎన్నడన్నా ఎవుసం చేసినా...? మా రైతులను మళ్లీ నరకంల పడేస్తరా..? మేం మోసపోం. 24 గంటల కరెంటిస్తే బీఆర్ఎస్నే మాకు కావాలె. వీళ్లకు ఓటుతోనే కరెంట్ షాక్ ప్రజలు ఇయ్యబోతున్నరు. - దేవంతుల లింగన్న, రైతు, కజ్జర్ల, తలమడుగు మండలం

బంగాళాఖాతంలో కాంగ్రెసోళ్లనే వేస్తరు..

తాంసి, నవంబర్ 21: కాంగ్రెసోళ్లు ధరణిని బంగాళాఖాతంలో వేస్తమంటున్నరు. ముందుగాల వీళ్లనే అందులో వేస్తరు ప్రజలు. తెలంగాణ ప్రభుత్వం వచ్చినంకనే ధరణి తేవట్టి భూముల పనులు తొందరగ్గైతున్నయ్. గియ్యాల రైతుబంధు, రైతుబీమా పథకాలు రైతులకు అందగా నిలుస్తున్నయ్. భూమి అమ్మాలన్నా, కొన్నాలన్నా ఇబ్బందులు తొలిగినయ్, పైరవీలు లేకుండా రిజిస్ట్రేషన్లు అవుతున్నయ్. భూ సమస్యలకు చెక్ పడింది. అనవసరంగా కాంగ్రెసోళ్లు ధరణి పోర్టల్ మీద పడి వాళ్ల నెత్తి మీద వాళ్లే చెయ్యి పెట్టుకున్నరు. ధరణి రద్దు చేస్తే రైతుల బతుకులు ఆగమవుతయ్. ధరణితో భూ రికార్డులు భద్రంగా ఉన్నయ్. నేను నాలుగెకరాల్లో పత్తి పంట సాగు చేస్తున్న. గతంలో భూములు వివరాలు తెలుసుకోవాలంటే అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ధరణితో కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగకుండా ఆన్‌లైన్‌లో సులువుగా చూసుకునే వీలు కలిగింది. ఇగ దళారులకు పైసలిచ్చే బాధ కూడా తప్పింది. అందుకే ధరణి ఉండాలె. బీఆర్ఎస్ సర్కారూ ఉండాలె. - అనిల్ యువ రైతు, బండల్‌నాగాపూర్, తాంసి మండలం

ధరణిపోతే అరిగోసే..

'హస్తం' నేతల ప్రకటనపై అన్నదాతల్లో ఆందోళన

ఆదిలాబాద్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ): స్వయంగా రైతుబిడ్డ అయిన సీఎం కేసీఆర్.. ముందు చూపుతో భూములకు రక్షణ కల్పించేందుకు ధరణిని తీసుకొచ్చారు. ఈ పోర్టల్ వల్ల భూ సమస్యలు పరిష్కారమవుతున్నాయి. అదీ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రోజుల్లో రెవెన్యూ శాఖలో తహసీల్దార్ మొదలుకొని.. కింది స్థాయిలోని వీఆర్వోల వరకు డబ్బులు ఇవ్వందే పని జరిగేది కాదు. పటేల్, పట్వార్ వ్యవస్థ, ఆ తర్వాత వచ్చిన రెవెన్యూ వ్యవస్థ.. ఇలా ఏదైనా సరే రైతులను ఏడిపించినయ్. అధికారులు రాత్రికి రాత్రి పట్టాదారుల పేర్లు మార్చి రైతుల బతుకులను ఆగం చేసేటోళ్లు. రాత పద్ధతిలో ఉన్న రికార్డుల్లో.. పహాణీల్లో ఇష్టం వచ్చినట్లు మార్పులు, చేర్పులు చేసేటోళ్లు. పెన్ను పట్టి రాసింది భూమి.. గీసిందే హద్దు.. రైతులకు తమ పేరు మీద ఉన్న భూమి వేరేటోళ్ల పేరుకు మారిందన్న ముచ్చటే తెలిసేది కాదు. అక్కరకో, ఆడబిడ్డ పెండ్లికో, కొడుకు చదువుకో భూమి అమ్ముకుందామని చూసే సరికి వాళ్ల పేరు మీద భూమి ఉండేది కాదు. అప్పుడు మొదలయ్యేది అసలు కథ.. ఎవుసం పక్కన పెట్టి రెవెన్యూ ఆఫీసుల చుట్టూ, వీఆర్వోల చుట్టూ తిరుగుడే సరిపోయేది. భూమి కోసం పైరవీలు కొట్లాటలు, గొడవలు, పోలీస్ స్టేషన్ పంచాయతీలు ఇవేవి తెగకపోతే కోర్టు దాకా పోక తప్పేది కాదు. కోర్టుకు పోయిన ముచ్చట ఎంతకూ తెగక అరిగోస పడాల్సి వచ్చేది. ఈ పంచాయితీలన్నీ పహాణీలో ఉన్న 31 కాలమ్స్‌తో మొదలయ్యేవి. ముందుగా పహాణీలో ఉన్న అనుభవదారుకాలంలో భూమి యాజమానిగా ఉన్న రైతు కాకుండా మరొకరి (కబ్జా దారు) పేరు ఎక్కించేటోళ్లు. అది జరిగిన ఏడాదిలోగా రైతు పహాణీ చెక్ చేసుకోలేదా.. వచ్చే ఏడాదికి అనుభవదారు పట్టాదారు అయ్యేటోడు. అసలు పట్టాదారు రోడ్డున పడేటోడు. ఇప్పుడు కాంగ్రెస్ గిదే పనే చేస్తనని చెప్పుకొని ఓట్లు అడుగుతుండె. అనుభవదారు(కౌలు)దారు కాలమ్ తీసుకువచ్చి రైతులను మళ్లీసారి మోసం చేయాలని చూస్తున్నది. భూమిని అమ్ముకోవాలన్నా, కొనుగోలు చేయాలన్నా.. రైతు వచ్చి వేలిముద్ర పెడితేగానీ సాధ్యం గానీ డిజిటల్ వ్యవస్థ ధరణిని రద్దు చేస్తామంటున్నది. ధరణిని తీసేసి మళ్లీ రాత పుస్తకాలు తెచ్చి, వీఆర్వోలను పెట్టి, కౌలుదారు కాలమ్ తీసుకువచ్చి.. లంచం ఇస్తే చాలు హక్కు దారుల పేర్లను మార్చే వ్యవస్థను తీసుకురావాలని కుట్రలు పన్నుతున్నది. పదేళ్లే కిందట తెలంగాణలో ఎలాంటి పరిస్థితి ఉండెనో.. గదే మళ్లీ తీసుకురావాలని చూస్తున్న కాంగ్రెస్‌కు పొరపాటున ఓటేసినా.. నట్టేట ముంచుడు ఖాయమని రైతులు భయపడిపోతున్నరు.

కాంగ్రెసోళ్ల కోసమే ధరణి తీస్తమంటున్నరు..

ఇచ్చోడ, నవంబర్ 21: ధరణిని తీసేసి కాంగ్రెసోళ్లు బాగుపడుదామనుకుంటున్నరు. గిప్పుడు గా పోర్టల్‌తోనే రైతుల భూములకు భద్రత ఉన్నది. గతంలో దళారులకు ఎంతో కొంత ముట్టజెప్పితనే పనులయ్యేవి. తెలంగాణ ప్రభుత్వం ధరణి తేవడంతో ఆ తిప్పలు తప్పినయ్. నేను మూడేండ్ల కింద రెండెకరాల భూమి కొన్నా. అంతకుముందు నాకు ఎకరం భూమి ఉండే. నా వద్ద పాత పాస్‌బుక్ ఉండడంతో కొత్తగా కొన్న భూమి వివరాలు రిజిస్ట్రేషన్ రోజే నా బుక్కులో అధికారులు రాసిన్రు. రూపాయి ఖర్చు కాలేదు. గంట సమయం కూడా పట్టలేదు. ధరణి వల్ల అన్ని విధాలా కరెక్టుగా ఉన్న భూములు అమ్మడం, కొనడంలో ఎటువంటి ఇబ్బందులు ఉండవు. భూ రిజిస్ట్రేషన్ల కోసం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి వ్యవస్థ బాగుంది. కొత్త పాస్‌బుక్‌లో కొన్న భూమి వివరాలు నమోదు కావడంతో నాకు రైతుబంధు కూడా అందుతున్నది. ఎవరు ఏమన్నా ధరణి చాలా బాగుంది. ఎన్నికలచ్చినయని ఒక్కో పార్టీ ఒక్కో రకం కథ మొదలుపెడుతది. మనం నమ్మొద్దు. నమ్మితే ఆగమైతం. -అరుణ్ గణేశ్, ఇచ్చోడ